క్లుప్తంగా

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం



సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరిస్తున్న దంపతులు

దత్తిరాజేరు: కార్తీక బహుళ ఏకాదశి సందర్భంగా దత్తి గ్రామంలోని శ్రీదేవి,భూదేవీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో గ్రామస్తులతో పాటు చుట్టు పక్క గ్రామాలకు చెందిన పలువురు దంపతులు స్వా మి వారిని దర్శించుకుని, అనంతరం వ్రతం ఆచరించారు. భక్తులకు ఆలయ ధర్మకర్త పెంకి తిరుపతినాయుడు దంపతులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పరామర్శ



నానాజీని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం: మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు, వైస్ ఎంపీపీ కర్రి శ్రీదేవి భర్త నానాజీ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాల పాలయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య మండల కేంద్రంలో నానాజీ నివాసానికి మంగళవారం వెళ్లి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరుపై ఆరాతీశారు. పరామర్శించిన వారిలో జెడ్పీటీసీ గార తవుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, పార్టీ సీనియర్ నాయకులు వేమలి ముత్యాల నాయుడు, బెల్లాన త్రినాథరావు, కడుపుట్ల పైడిపునాయుడు, కర్రి రామునాయుడు, బైరెడ్డి శ్రీను, పాంద్రంకి సూర్యప్రకాష్, బోడసింగి వాసు, శీర రమణ ఉన్నారు.

29న జాబ్ మేళా

చీపురుపల్లి: స్థానిక ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో ఈ నెల 29న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.కృష్ణాజీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక కళాశాలకు చెందిన జవహర్ నాలెడ్జ్(జేకేసీ), ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి, టెన్త్, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులు అర్హులని తెలిపారు. 29న ఉయదం 9 గంటలకు జాబ్ మేళా ప్రారంభమవుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి వివరాలను ముందుగానే 87905 00572, 94405 37105 నంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని సూచించారు.

సంఘాలన్నీ ఏ-గ్రేడ్‌లో ఉండాలి

చీపురుపల్లిరూరల్(గరివిడి): డ్వాక్రా స్వయం సహాయక సంఘాలన్నీ ఏ- గ్రేడ్‌లో ఉండేలా వెలుగు సిబ్బంది, గ్రామైక్య సంఘాల అధ్యక్షులు కృషి చేయాలని డీఆర్‌డీఏ వెలుగు ఏపీడీ కె.సావిత్రి సూచించారు. గరివిడి మండల వెలుగు సమాఖ్య కార్యాలయంలో ఏరియా కో-ఆర్డినేటర్ బి.బంగారమ్మ ఆధ్వర్యంలో చీపురుపల్లి, గరివిడి, గుర్ల, మెరకముడిదాం, నెల్లిమర్ల మండలాల ఏపీఎంలు, సీసీలు, అకౌంటెంట్లతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. స్వయం సహాయక సంఘాలు, గ్రామసంఘాల లావాదేవీలు, రుణలక్ష్యాలు, రుణాల చెల్లింపులపై చర్చించారు. సంఘాల రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండేలా ఎప్పటికప్పుడు అంతర్గత తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఏజీఎం ఉమామహేశ్వరరావు, డీపీఎం జె.లక్ష్మానాయుడు, స్త్రీనిధి మేనేజర్ వై.ఎర్రినాయుడు, అయిదు మండలాల ఏపీఎంలు పి.నారాయణరావు, ఏ.అప్పలనాయుడు, వై.భారతి, ఎల్.పద్మ, వై.ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఉత్కర్ష్ అభియాన్ పథకంపై అవగాహన



మాట్లాడుతున్న ఎంపీపీ సత్యవంతుడు


వేపాడ: గిరిజనుల అభివృద్ధి, గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం ధర్తీ ఆబ జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు తెలిపారు. ఈపథకంపై మండలంలోని బంగారయ్యపేట గ్రామంలో ఎంపీడీఓ సూర్యనారాయణ ఆధ్వర్యంలో గిరిజనులకు మంగళవారం అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ పథకానికి కొండగంగుబాడి పంచాయతీ ఎంపికైందని తెలిపారు.ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచనున్నట్లు తెలిపారు. సర్పంచ్ గలారి బంగారయ్య, వైస్ ఎంపీపీ దాయిరి ముత్యాలమ్మ, గ్రామపెద్దలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కెంగువలో వైద్య శిబిరం

గజపతినగరం: కెంగువ గ్రామంలో మరుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి సుష్మ ఆధ్వర్యంలో మంగళవారం104 వైద్య శిబిరం నిర్వహించారు. 71 మందికి వైద్యసిబ్బందితో కలిసి డాక్టర్ సుష్మ వివిధ వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేసి, ఆరోగ్యజాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

నత్తనడకన ఆర్‌ఓబీ పనులు

- బస్ సౌకర్యం దూరమై అవస్థల్లో ప్రయాణికులు
- పనుల పురోగతిపై పర్యవేక్షణ కరువు



వంతెనకు ఇరువైపులా సేఫ్టీ నిర్మాణం



పట్టాలకు ఇరువైపులా కొంతమేర పూర్తయిన ఆర్‌ఓబీ పనులు

చీపురుపల్లి:

ఆర్‌ఓబీ(రైల్వే ఓవర్ బ్రిడ్జి)... ఇటు చీపురుపల్లి అటు రాజాం నియోజకవర్గ ప్రజలను తీవ్ర స్థాయిలో వేధిస్తున్న సమస్య. అదేం టి ఆర్‌ఓబి నిర్మాణానికి గత ప్రభుత్వంలోనే నిధులు మంజూరై పనులు ప్రారంభమయ్యాయి కదా అనుకుంటున్నారా....అవును అది నిజమే కానీ గత ప్రభుత్వంలో ఎన్నికల ముందు ఏప్రిల్ నెల వరకు పనులు శరవేగంగా జరిగాయి. ఆ తర్వాత పనుల్లో జాప్యం ప్రారంభమయ్యిం ది. పనులు ఎలా జరుగుతున్నాయి, జాప్యానికి కారణాలు ఏమిటి, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించి పరుగులు తీయించాల్సిన పాలకులు కనీసం పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ఆర్‌ఓబీ పనులు ఎప్పుడు పూర్తవుతాయి, ఆర్టీసీ బస్సులు పూర్తి స్థాయిలో ఎప్పుడు అందుబాటులోకి వస్తాయి, ఇంకా ఎన్నాళ్లీ కష్టాలు అనుభవించాలి. ఇదీ ప్రస్తుతం పట్టణంలో జరుగుతున్న చర్చ. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ఆర్‌ఓబీ నిర్మాణాన్ని వేగవంతం చేయడంలో టీడీపీ, బీజేపీ నేతలు కనీసం శ్రద్ధ వహించడం లేదనే చర్చ స్థానికంగా జరుగుతోంది.

75 శాతం పనులు పూర్తి..

పట్టణంలోని రాజాం రోడ్‌లో ఉన్న ఆర్‌ఓబీ శిథిలావస్థకు చేరుకోవడంతో మూడేళ్ల క్రితమే ప్రయాణాలను నిషేధిస్తూ రైల్వే అధికారులు భారీ ఐరన్ గేజ్‌లు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్సులతో సహా భారీ వాహనాల రాకపోకలను నిలిపివేశారు. గత ప్రభుత్వంలో ఎంపీగా ఉన్న బెల్లా న చంద్రశేఖర్ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఆర్‌ఓబీ నిర్మాణానికి రూ.13 కోట్లు నిధులు మంజూరు చేయించడంతో అప్పట్లోనే పను లు ప్రారంభమయ్యాయి. 2024 ఏప్రిల్ వరకు పనులు వేగంగా జరిగాయి. ఆ తర్వాత పనుల్లో వేగం మందగించింది. ఎన్నికలకు ముందే 75 శాతం వరకు పనులు పూర్తయినప్పటికీ మిగిలిన పనులు పూర్తి చేయడంలో ఎందుకు జాప్యం జరుగుతోందనే చర్చ జరుగుతోంది.

తప్పని కష్టాలు..

పాత ఆర్‌ఓబీపై రాకపోకలు నిషేధించకముందు పాలకొండ డిపో నుంచి రాజాం, చీపురుపల్లి మీదుగా విశాఖపట్నం వెళ్లేందుకు త్రీస్టాప్ ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసులు ప్రతీ 15 నిమిషాలకు ఒకటి ఉండేది. బ్రిడ్జిపై భారీ వాహన రాకపోకలు నిషేధించడంతో ఆ బస్సులన్నీ రద్దయ్యా యి. దీంతో విజయనగరం, విశాఖపట్నం వెళ్లేందుకు నియోజకవర్గ ప్రజలు రెండేళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోనాల్సి వస్తోంది. రాజాం నియోజకవర్గానికి చెందిన వారంతా చిలకపాలెం మీదుగా విశాఖకు రాకపోకలు సాగిస్తున్నారు. రాజాం నుంచి చీపురుపల్లి మీదుగా విజయనగరం ప్యాసింజర్ సర్వీసులు నిలిపివేశారు. రాజాం నుంచి చీపురుపల్లి రైల్వేస్టేషన్ వరకు వచ్చిన బస్సులు చీపురుపల్లి పట్టణంలోకి రాకుండా తిరిగి రాజాం వెళ్లిపోతున్నాయి. విజయనగరం నుంచి చీపురుపల్లి వచ్చిన ప్యాసింజర్ సర్వీసులు రాజాం వెళ్లకుండా తిరిగి విజయనగరం వెళ్లిపోతున్నాయి. దీంతో ఇరు ప్రాంతాల ప్రయాణీకులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



గంట్యాడ: రామవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్



గుర్ల: గుజ్జంగివలసలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు

గంట్యాడ: మండలంలోని రామవరం గ్రామ రైతు సేవా కేంద్రం(రైతు భరోసా కేంద్రం) వద్ద ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర చిన్న, మధ్య తరహా పరిశ్రమలు,సెర్ప్, ఎన్‌ఆర్‌ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోస పోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని సూచించారు. అలాగే కొర్లాం, రామవరం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తహసీల్దార్ నీలకంటేశ్వరరెడ్డి, ఏఓ శ్యామ్‌కుమార్, వీఏఏ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

గుర్ల: రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని, దళారులకు విక్రయించి మోసపోవద్దని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు అన్నారు. మండలంలోని గుజ్జంగివలస రైతు సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. టీడీపీ నాయకులు వెన్నె సన్యాసినాయుడు, టి.కిరణ్‌కుమార్, స్థానిక నేతలు రెడ్డి అప్పలనర్సయ్య, ఏఓ తిరుపతిరావు పాల్గొన్నారు.

అభినందన



వేపాడ హైస్కూల్ విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం కన్నయ్య, ఉపాధ్యాయులు

వేపాడ: వివిధ క్రీడా పోటీల్లో స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని హెచ్‌ఎం డి.కన్నయ్య మంగళవారం తెలిపారు.రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫుట్‌బాల్ పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచిన జిల్లా జట్టులో ప్రా తినిధ్యం వహించిన పాఠశాల విద్యార్థులతో పాటు, రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు అండర్-14, అండర్-17 విభాగాల్లో ఎంపికైన కె.వర్దన్, కె.సాయిని, అటియా పాటియా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మరో ఆరుగురు విద్యార్థులను పీఈటీ డి.ప్రసాదరావును హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

నాయకులతో బొత్స సమావేశం



నాయకులతో మాట్లాడుతున్న శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ

చీపురుపల్లిరూరల్(గరివిడి): శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మంగళవారం గరివిడిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి వచ్చారు. ఆయనకి మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌తో పాటు చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు స్వాగతం పలికారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాజీ ఎంపీ బెల్లానతో కలిసి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశ మయ్యారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, గ్రామాల్లో పరిస్థితులపై ఆరా తీశారు. గరివిడి జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, .ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, గరివిడి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొణిశ కృష్ణంనాయుడు, చీపురుపల్లి మండల నాయకులు ఇప్పిలి అనంతం,వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, మీసాల వరహాలనాయుడు, దన్నాన జనార్దన్, మెరకముడిదాం నాయకులు కోట్ల విశ్వేశ్వరరావు, బూర్లె నరేష్, పలువురు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ బాధ్యత అధికారులదే..



ప్రజావేదికలో అధికారులు

మెరకముడిదాం: ఉపాధి హామీ పథకంలో భాగంగా రోడ్లకు ఇరువైపులా నాటి మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ఉపాధి అధికారులపైనే ఉందని ఉపాధిహామీ పథకం పీడీ కల్యాణ చక్రవర్తి అన్నారు. మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి పనులపై సోషల్ ఆడిట్ పూర్తయింది. సంబంధిత నివేదికలపై మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం ప్రజావేదిక నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ 29 పంచాయతీల్లో 1,636 పనులకు రూ.25.79 కోట్లు, 94 పంచాయతీరాజ్ పనులకు రూ.10.51కోట్లు, అటవీ శాఖలో 3 పనులకు రూ.44.73 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. పలుగ్రామాల్లో మస్టర్ల దిద్దుబాట్లను సిబ్బంది గుర్తించారని చెప్పారు. శ్యామాయవలసలో గృహ నిర్మాణాల బిల్లుల చెల్లింపుల్లో తేడాలను గుర్తించి, రికవరీకి ఆదేశించారు. డీవీఓ వెంకటరమణ,ఏపీడీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ భాస్కరరావు, ఏపీఓ పెద్దప్పలనాయుడు, ఈసీ నాగేంద్ర, నాయకులు తాడ్డి వేణుగోపాలరావు,మాజీ జెడ్పీటీసీ కోట్ల విశ్వేశ్వరరావు, రాము, ఎస్ఆర్పీ లక్ష్మణరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో నడిపించాలి

- అధికారులతో మంత్రి శ్రీనివాస్ సమీక్ష



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్

గంట్యాడ: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని రాష్ట్ర చిన్న, మధ్య తరహా పరిశ్రమలు,సెర్ప్, ఎన్‌ఆర్‌ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా తరచూ పారిశుద్ధ్య పనులు చేయించాలని, తాగునీటి వనరుల్లో క్లోరినేషన్ చేయాలని సూచించారు. ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, తహసీల్దార్ నీలకంటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

791 మినీ గోకులాలు మంజూరు

కొత్తవలస: విజయనగరం డివిజన్ పరిధిలోని 19 మండలాల నుంచి మినీ గోకులాల కోసం పాడి రైతుల నుంచి 3,979 దరఖాస్తు లు వచ్చాయని, ఇప్పటివరకు 791 మందికి మంజూరు చేశామని పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు ఎస్.దామోదరరావు తెలిపా రు. మండలంలోని బలిఘట్టాం, మంగళపాలెం గ్రామాల రైతు సేవా కేంద్రాలు, దెందేరు పశువైద్య కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. రికార్డులు, పశువుల మందుల నిలవలను పరిశీలించారు. పశుగణన, మినీ గోకులాలు, బ్రూసెల్లోసిస్ టీకాలు, గొర్రెలు,మేకలకు నట్టల నివారణ, తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పశుగణన కార్యక్రమం డివిజన్‌లో 15 శాతం పూర్తియిందని, 2025 ఫిబ్రవరి 28వ తేదీనాటికి శతశాతం పూర్తిచేస్తామన్నారు. ఆయన వెంట కొత్తవలస డివిజన్ సహాయ సంచాలకులు బి.గంగాధర్, పశువైద్యాధికారి ప్రదీప్‌నాయుడు ఉన్నారు.

అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరచాలి



ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న ఎస్ఎల్‌డీపీ స్టేట్ అబ్జర్వర్ హైమేశ్వరరావు

గజపతినగరం: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేలా బోధన ఉండాలని ఎస్ఎల్‌డీపీ(స్కూల్ లీడర్‌షిప్ డవలప్మెంట్ ప్రోగ్రాం) స్టేట్ అబ్జర్వర్ ఆర్.హైమేశ్వర రావు ఉపాధ్యాయులకు సూచించారు. డిజిటల్ విద్యాబోధన,తదితర అంశాలపై విజయనగరం,మన్యం జిల్లాల హెచ్‌ఎంలకు మండలంలోని మరుపల్లి పాలిటెక్నికల్ విద్యా సంస్థలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం మరుపల్లి మోడల్‌స్కూల్, కేజీబీవీని సందర్శించారు. విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన వంటకాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పదోతరగతి విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరీక్షించారు. ఎంఈఓ-2 సాయిచక్రధర్, ఏఎంఓ బి.ప్రసాదరావు, మన్యం ఏఎంఓ బి.శ్రీనివాసరావు, ఏఎల్ఎస్‌సీఓ బి.అప్పలనాయుడు, సీఎంఓ ఆదినారాయణ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

గజపతినగరం, చీపురుపల్లి, ఎస్.కోట నియోజకవర్గాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ పరిరక్షణకు అంతా పాటు పడాలని గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, తదితరులు సూచించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వం, తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. - సాక్షి నెట్‌వర్క్



గజపతినగరం: గజపతినగరం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, నాయకులు



చీపురుపల్లి: చీపురుపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దళిత సంఘం నాయకులు



వేపాడ: వేపాడలో అబేండ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాలమహానాడు నాయకులు



చీపురుపల్లి: చీపురుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



వేపాడ: ఎంపీడీఓ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీసీ అప్పారావు



గుర్ల: గుర్లలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు



వేపాడ: వేపాడ హైస్కూల్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న దళిత సంఘం నాయకులు



దత్తిరాజేరు: అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్



చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జైబీమ్ ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు



కొత్తవలస: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ నీలకంఠరావు, తదితరులు



కొత్తవలస: కొత్తవలస హైస్కూల్‌లో వివిధ పోటీల్లో విజేతలగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు



కొత్తవలస: ఎంపీడీఓ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



లక్కవరపుకోట: గురుకుల బాలికల పాఠశాలలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయినులు



గజపతినగరం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సత్యనారాయణ



గజపతినగరం: ఎంపీడీఓ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



గజపతినగరం: ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



శృంగవరపుకోట: ఎస్.కోట దేవీ జంక్షన్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



దత్తిరాజేరు: కొత్త పార్లమెంట్ భవనం ఆకారంలో షికారుగంజి మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన



శృంగవరపుకోట: ధర్మవరం హైస్కూల్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మెరకముడిదాం: దేశభక్తి గేయాలు ఆలపిస్తున్న చిన బంటుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థినులు



బొండపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



శృంగవరపుకోట: ఎస్.కోట గ్రంథాలయంలో వేడుకలు